# కర్నూలు । నంద్యాల వార్త

5 జనవరి 2026 సోమవారం పేజీలు 4


## విద్యుత్ చార్జీల భారం ప్రజలపై పడనీయం: మంత్రి టీజీ భరత్




కర్నూలు హాస్పిటల్ జనవరి 4 ప్రభాతవార్త : విద్యుత్ చార్జీల భారం ప్రజలపై పడనీయబోమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ స్పష్టం చేశారు. కర్నూలు నగరంలోని తనీష్ ఫంక్షన్ హాలులో జరిగిన తెలుగుదేశం పార్టీ నగర కమిటీ ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని, ఆ తప్పు నిర్ణయాల వల్లే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సవాళ్లు ఎదుర్కొంటోందన్నారు. 2019-2024 కాలానికి సంబంధించిన రూ.4,498 కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ప్రభుత్వం భరిస్తుందని సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ నాయకులపై ఉందన్నారు. తాను ఇతర నియోజకవర్గాల్లో రాజకీయాలు చేయడం లేదని, తన దృష్టంతా కర్నూలు అభివృద్ధిపైనే ఉందని మంత్రి భరత్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, బూత్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

## నాగలి గీత లేదు.. జోడెడ్ల కాడి లేదు..!

- కనుమరుగవుతన్న జోడు ఎద్దుల వ్యవసాయం
- ఆధునిక పద్దతుల మోజులో మరిచి పోతున్న సాంద్రాయ విధానాలు
- ఎద్దుల వ్యవసాయానికి కరువైన ప్రోత్సాహం
- కానరాని నాగలి పట్టిన రైతులు

**ఒకప్పుడు దుక్కి దున్నాలన్న విత్తనాలు పండించాలన్న పంట ఇంటికి చేరాలన్న కాడెద్దుల ఎద్దుల బండి కావాల్సిందే. వ్యవసాయంలో వాటి పాత్ర చాల కీలకం. రైతన్నకు వెన్నుదన్నుగా నిలిచిన ఎద్దుల ఉనికిని కోల్పోతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఒకప్పుడు వ్యవసాయ రంగానికి ప్రాణం పోసిన జోడెద్దుల వ్యవసాయం ఇప్పుడు గ్రామాలలో కలలుగా చెప్పుకోవడం మిగిలి పోతుంది..**



ఆలూరు,జనవరి 4,ప్రభాతవార్త: కష్టకాలంలో రైతులకు వెన్నంటి నిలిచిన ఎద్దుల వంటి పొలాలకు ఊపిరి నిలిపిన నాగలి ఇవ్వన్ని క్రమక్రమంగా కాలగర్భంలో కలిసి పోతున్నాయి. మోటారు యంత్రాలు, ట్రాక్టర్లు నూతన సాంకేతిక వ్యవసాయ రంగంలో స్థానం సంపాదించడంతో ఎద్దులతో సాగు చేసే వ్యవసాయ వ్యవస్థ ఆవిరి అయిపోతుంది. ఒకప్పుడు ప్రతి గ్రామంలో ఉదయం పూట ఎద్దుల పరుగులు నాగలితో రహదారిపై గేసిన నేల రాతలు ఊహా అంటు రైతులు అరవడం గట్టిగా స్పంధించే జోడెద్దులు వ్యవసాయ సంస్కృతికి అద్దం పట్టేవి. అయితే నేటి తరానికి ఆదృశ్యాలు అంతరించిపోయి మచ్చకైన కానరావడం లేదు. ఎద్దులను పోషించడం వాటికి ఆహారం సమకూర్చడం పశువైద్యం వంటి అంశాలు వ్యయభరితంగా మారింది. డాక్టరు తీసుకున్న వేగం సమయపు ఆదాయ రైతులని పాత పద్దతుల నుంచి తప్పించాయి. ఇంకో పక్క నాగలి పట్టిన రైతుల సంఖ్య కూడా తగ్గిపోతుంది. వ్యవసాయం మీద ఆసిక్త తగ్గడం ఖర్చులు పెరగడం అలాగే లాభాలు తగ్గడం వల్ల యువతరం పొలాల వైపు చూడడం లేదు. ఉద్యోగాల కోసం పట్టణాలకు వలస వెళ్ళడం పెరగడంతో సాంప్రదాయ జోడెద్దు వ్యవసాయం కొనసాగించే వారు లేకపోతున్నారు.

• వివరాలు 2లో

## నేడే ఎమ్మిగనూరు జాతర..!

- నాలుగు దశాబ్ధాలుగా సాగుతున్న రథోత్సవం
- లక్షల్లో హాజరు కానున్న భక్తులు
- జాతర సంధర్బంగా సాంస్కృతిక కార్యక్రమాలు,క్రీడలు



**కొలిచే వారికి కొంగుబంగారం.కోరిన కోరిక తీర్చుతూ..కులమతాలకు అతీతంగా పూజలందుకుంటున్న ప్రజల ఆరాధ్యదైవం శ్రీనీలకంఠేశ్వరుని మహరథోత్సవం ఈనెల 5వ తేదిన కన్నుల పండువగా జరుగనుంది. రథోత్సవానికి పట్టణ, గ్రామీణ ప్రాంతాల భక్తులే కాక ఆంధ్ర, తెలంగాణ, మహరాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక ప్రాంతాల నుండి లక్షలాధి భక్తులు తరలివస్తారు. శ్రీనీలకంఠేశ్వర స్వామి జాతర ఇక్కడ నెలరోజుల పాటు జరుగుతుండటం విశేషం. పట్టణంలో జరుపుకునే అత్యంత ప్రీతికరమైన ఉత్సవమే శ్రీనీలకంఠేశ్వరుని రథోత్సవం.**

ఎమ్మిగనూరు క్రైం, జనవరి 04 ప్రభాతవార్త:

**- శ్రీనీలంకంఠేశ్వరుని చరిత్ర..!**

సుమారు నాలుగు దశాబ్దాల నుండి శ్రీనీలకంఠేశ్వర స్వామి రథోత్సవం జరుగుతున్నట్లు పెద్దలు పేర్కొంటున్నారు. ఓరోజు చేనేత కుటుంబానికి చెందిన ఓ మహిళ సేద్యం చేస్తున్నప్పుడు నాగలికి స్వామి వారి ఓ వస్తువు తగిలింది. దీనిని బయటకు తీసి చూడగా స్వామి వారి విగ్రహం బయటపడింది. ఈ విగ్రహన్ని ప్రతిష్టించి నీలకంఠేశ్వరునిగా నామకరణం చేసి పూజలు నిర్వహిస్తున్నట్లు చరి త్ర చెబుతుంది. అలాగే అప్పట్లోనే కాశీ నుంచి శివలింగాన్ని తెచ్చి ప్రతిష్టించినట్లు మరో కథ ప్రచారంలో ఉంది. నాటి నుండి భక్తులు ఇలవేల్పుగా శ్రీనీలకంఠుడు పూజలందుకుంటున్నారు.

**- 55 అడుగుల రథం..!**



శ్రీనీలకంఠేశ్వరుని ఉత్సవాల సంధర్బంగా దశాబ్దకాలంగా ఇక్కడ రథోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అప్పట్లో ఈ ప్రాంతంలో పర్యటించిన వనపర్తి రాజులు (సంస్థానాధీశులు) ప్రత్యేంగా నల్లమొద్దును తెప్పించి దాదాపు 55 అడుగుల రథాన్ని తయారుచేయించారు. ఈ రథానికి ఉన్న రథ చక్రాలే 10 అడుగులు ఎత్తు ఉండటం విశేషం. రథానికి నాలుగు వైపులా పురాణగాథలను ప్రతిబింబించేలా శిల్పులు చెక్కిన దేవతా రూపాలు దర్శనమిస్తాయి. ఏన్నో ఏళ్ల కింద తయారుచేసిన ఈ రథం నేటికి చెక్కు చెదరకపోవడం విశేషం.

**- సాంస్కృతిక కార్యక్రమాలు-క్రీడలు..!**

శ్రీనీలకంఠేశ్వర స్వామి రథోత్సవాన్ని పురష్కరించుకొని పట్టణంలో..

• వివరాలు 2లో

## ఆంజనేయ కోదండరామాలయ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తా



నంద్యాల, జనవరి 4, ప్రభాతవార్త ప్రతినిధి: నంద్యాల పట్టణంలో వెలసిన ఆంజనేయ కోదండరామాలయ అభివృద్ధికి మంత్రి ఎన్ఎండి ఫరూక్ సహకారంతో నిరంతరం శ్రమిస్తానని ఆలయ ధర్మకర్త డా.అనిల్‌కుమార్ అన్నారు. నంద్యాల పట్టణంలోని ఆంజనేయ కోదండరామ దేవాలయానికి నూతన పాలకమండలి సభ్యులు మంత్రి ఎన్ఎండి ఫరూక్ సహకారంతో ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు. అంతకుముందు మంత్రి ఆలయం వద్దకు చేరుకోగానే ధర్మకర్త డా.అనిల్‌కుమార్ సారధ్యంలో మంత్రికి మేళతాళాలతో పూర్ణకుంభాభిషేకంతో ఆలయంలోకి ఆహ్వానించారు. అనంతరం వేదపండితులు మంత్రి పేరుమీద పూజలు చేసి ఆశీర్వదించారు. అటు తరువాత విక్టోరియా రీడింగ్ రూం నందు చైర్మన్ డా.అనిల్‌కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ఈవో పాలక మండలి సభ్యులు చైర్మన్ చేత అధికారికంగా ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం చైర్మన్, పాలకమండలి సభ్యులు మంత్రి ఎన్ఎండి ఫరూక్‌కు సన్మానించారు. ధర్మకర్త డా.అనిల్‌కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, మంత్రి సహకారంతో తన మీద ఎనో ్ననమ్మకంతో ఆలయ ధర్మకర్తగా నియమించారని వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఆలయ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని ఆయన చెప్పారు

## ఉచిత హోమియో మందులు పంపిణీ

**: టిజి వెంకటేష్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న డాక్టర్ అరుణ్ కుందవరం**




కర్నూలు సిటీ జనవరి 4, ప్రభాతవార్త : డాక్టర్ అరుణ్ కుందవరం గారు కౌన్సిల్ ఆఫ్ ఆల్టర్నేటివ్ సిస్టమ్ ఆఫ్ మెడిసిన్స్ ఢిల్లీ వారి ద్వారా హానరరీ డాక్టరేట్ ఇన్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్ అవార్డు అందుకోవడం జరిగింది. ఈరోజు కర్నూలు కలెక్టర్ కార్యాలయం రెవెన్యూ భవన్ నందు జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీజీ వెంకటేష్ గారు విచ్చేశారు. ముఖ్య అతిథులుగా గుంటూరులోని సిఎస్సి టివర్సిటీ ప్రెసిడెంట్ గారైన డాక్టర్ ఏ జె సి శోభన్ బాబు గారు, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులైన సురేందర్ గారు, ఎస్టీ బీసీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సునీత రోజ్ గారు, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ చక్రవర్తి గారు, లిటిల్ ఫ్లాక్ ట్రస్ట్ ఫౌండర్ మరియు డైరెక్టర్ అయినా జిబి ప్రవీణ్ కుమార్ గారు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని టీజీ వెంకటేష్ గారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ అవార్డు గ్రహీత అయిన డాక్టర్ అరుణ్ కుందవరం ఎంతోకాలంగా తనకు పరిచయమైన వ్యక్తి అని తెలిపారు. తన తల్లికి అనారోగ్యంగా ఉన్నప్పుడు అరుణ్ గారు వైద్యం చేశారని తెలియజేశారు. డాక్టర్ అరుణ్ కుందవరం సంపాదన కన్నా సేవా గుణాన్ని అలవరచుకున్న వ్యక్తి అని కొనియాడారు సేవ చేయడం అనేది సామాన్యమైన విషయం కాదు అది త్యాగముతో కూడుకున్నది స్వార్థం లేకుండా ఫలితం ఆశించకుండా నిస్వార్థంగా చేసేది నిజమైన సేవ అని తెలియజేశారు. అలాంటి నిస్వార్థమైన సేవ అరుణ్ గారిలో గమనించానని తెలిపారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంతవరకైనా ఇతరులకు సహాయ పడాలనే ఆలోచనతో ముందుకు వెళ్లాలని తెలియజేశారు. మన పొరుగు వారికి ఎప్పుడైతే మనం సహాయం చేస్తామో అప్పుడే దేశం బాగుపడుతుంది చాలామంది పొరుగు వారికి సహాయం చేయరు కానీ దేశం గురించి దేశ సేవ..

• వివరాలు 2లో

## ఏరు మారినా... తీరు మారలే..!

- కొలిక్కిరాని మనబడి-మన భవిష్యత్...
- 18 నెలలుగా ఎక్కడి నిర్మాణాలు అక్కడే
- నిధులు కొరతతో పనులు పెండింగ్
- పాఠశాలల్లో వేధిస్తున్న గదుల కొరత
- పట్టించుకోని కూటమి ప్రభుత్వం



**ప్రభుత్వ పాఠశాలలకు ధీటుగా విద్యాబోధన అందించాలన్న లక్ష్యంతో గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో నాడు నేడు పథకం ద్వారా పాఠశాలల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలతో పాఠశాలల గదుల నిర్మాణం చేపట్టింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ర్వాత నాడు-నేడు పథకం పేరు మార్చి మనబడి మన భవిష్యత్ అనే పేరు పెట్టింది. పేరు మార్చినా తీరు మారలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావొస్తున్నా పాఠశాలల అభివృద్ధి గురించి పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే...**

హాలహర్వి, జనవరి 04, ప్రభాతవార్త; హాలహర్వి మండలంలో 35 పాఠశాలలు ఉన్నాయి. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో పాఠశాలల అభివృద్ధి కోసం నాడు-నేడు పథకం ద్వారా మండలంలో మొదటి విడతలో 17 పాఠశాలలను ఎంపిక చేసి అదనపు గదులు, పాఠశాలల మరమ్మతులు, తాగునీటి సౌకర్యం, పాఠశాలలో కాంపౌండ్ నిర్మాణాలు తదితర పనులు చేసి పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దారు. అలాగే నాడు-నేడు పథకం ద్వారా రెండో విడతలో మండలంలోని 23 పాఠశాలల్లో కూడా పాఠశాల నిర్మాణణ గదులు, కాంపౌండ్ గోడ నిర్మాణాలు తదితర అభివృద్ధి పనులు ప్రారంభించారు. అయితే..

• వివరాలు 2లో







## విద్యుత్ చార్జీల భారం ప్రజలపై పడకుండా సీఎం ప్రత్యేక చర్యలు

: ఎమ్మెల్సీ బీటీ నాయుడు



ఆదోని జనవరి 04 ప్రభాతవార్త: దేశంలోనే తొలిసారి విద్యుత్ చార్జీలు తగ్గించడం జరిగిందని, విద్యుత్ చార్జీల భారం ప్రజలపై పడకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ తీసుకున్నారని ఎమ్మెల్సీ బీటీ నాయుడు పేర్కొన్నారు. ఆదివారం ఆదోనిలో స్వగృహంలో విలేకరులతో ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడారు. గత ప్రభుత్వంలో జగన్ రెడ్డి 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి రూ. 32 వేల కోట్ల భారం ప్రజలపై, కమిషన్లకు కక్కుర్తి పడి విద్యుత్ కొనుగోలు చేసి గత వైకాపా ప్రభుత్వం జేబులు నింపుకుందని విమర్శించారు. 2019 2024 మధ్య కాలానికి సంబంధించి రూ.4,498 కోట్లు చార్జీలు వసూలు చేసేందుకు ఏపీ ఆర్ సి కూటమి ప్రభుత్వానికి లేఖ రాయగా ప్రజలపై భారం పడకూడదని సీఎం చంద్రబాబు నాయుడు విద్యుత్ భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని చెప్పడం దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. గత ప్రభుత్వం పెట్టిన అప్పులను భరిస్తూ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి నారా లోకేష్ అహర్నిశలు పాటుపడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో నిర్వీర్యమైన విద్యుత్ వ్యవస్థను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గాడిన పెట్టేందుకు సంస్కరణలు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో రెన్యువబుల్ ఎనర్జీకి అధిక ప్రాధానమిస్తూ సోలార్ పవన విద్యుత్ ఏర్పాటే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. సోలార్ పవర్ను ప్రోత్సహించేందుకు ఎస్సీ ఎస్టీలకు ఉచిత సోలార్ గ్రూప్ టాప్లు, బీసీ వర్గాలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీకి,ఇంకో రూ. 20వేల అధిక సబ్సిడీతో కూటమి ప్రభుత్వం ఇస్తుందని అన్నారు.

## శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో.. వెండిచోరీ కేసులో ముగ్గురు అరెస్టు

**- రూ.15 లక్షల విలువైన వెండివస్తువులు స్వాధీనం : జిల్లా ఎస్పీ**

ఆళ్లగడ్డ, జనవరి 4, ప్రభాతవార్తః ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని చాగలమర్రి మండలం మద్దూరులో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వెండిచోరీ కేసులో ముగ్గురు నిందితులను ఆదివారం అరెస్టుచేసి రూ.14.76 లక్షల విలువైన వెండిని స్వాధీనం చేసుకున్నట్లు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాన్ తెలిపారు. ఆదివారం ఆళ్లగడ్డ డిఎస్పీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో నిందితులను హాజరుపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయ అర్చకుడు కిశోర్ శర్మ, మాజీ ఈవో భాగవంతం వెంకటనరసయ్య దూదేకుల పెద్ద ఉశేనయ్య అనే వ్యక్తులను అరెస్టుచేసినట్లు తెలిపారు. అర్చకులు కిశోర్‌శర్మ స్వామివారి నిజమైన అభరణాలు చోరీచేసి విక్రయించి వాటిస్థానంలో గిల్టి నగలను ఉంచారన్నారు. ఈవిషయం వైకుంఠ ఏకాదశిరోజు బయటపడడంతో ప్రస్తుత ఈవో పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. కేవలం వారంరోజుల లోపు కేసు చేదించి స్వామివారి వెండిని రికవరీ చేసినందుకు కృషిచేసిన ఆళ్లగడ్డ డిఎస్పీ కె ప్రమోద్, రూరల్ సిఐ బివి రమణ, చాగలమర్రి ఎస్ఐ సురేష్‌లను ఎస్పీ అభినందించారు. నిందితులను జ్యూడిషియల్ రిమాండ్‌కు పంపుతున్నట్లు ఆయన తెలిపారు.











# అశ్విని హాస్పిటల్ గర్భిణి మృతిని యాజమాన్య నిర్లక్ష్యం అంటున్న బాధితుల బంధువులు..!




**కర్నూల్ హాస్పిటల్, జనవరి 3, ప్రభాతవార్త :** కర్నూలు నగరంలోని అశ్విని ఆసుపత్రిలో వెంకటేశ్వరి అనే గర్భిణి మృతి చెందిన ఘటనలో ఆసుపత్రి యాజమాన్యం చేసిన నిర్లక్ష్యం బట్టబయలైంది. ఆపరేషన్ థియేటర్‌కు తరలించక ముందే ఆమె మృతి చెందినప్పటికీ, ఆ నిజాన్ని బంధువులకు తెలపకుండా లోపల చికిత్స చేస్తున్నట్లు నటించి వైద్యులు నాటకమాడారు. చనిపోయిన తల్లికి శస్త్రచికిత్స చేసి శిశువును బయటకు తీయడం ద్వారా తమ నిర్లక్షయాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నించారు. ఆపరేషన్ థియేటర్ లోకి తీసుకెళ్లకముందే ఆమెకు ఏమైందనే విషయాన్ని బహిర్గతం చేయకుండా గోప్యంగా ఉంచడం ద్వారా వారు చేసిన తప్పు స్పష్టంగా అర్థమవుతోంది. ఇది కేవలం ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యం మరియు సమయానికి స్పందించక పోవడంతో కూడిన చర్య అని బాధితులు మండిపడుతున్నారు. బంధువుల నిరసనతో ఉక్కిరిబిక్కిరైన ఆసుపత్రి యాజమాన్యం, చివరికి పరిహారం చెల్లించి నిండు ప్రాణానికి వెల కట్టింది. మానవతా విలువలను మంటగలిపి, జరిగిన ఘోరాన్ని అణచివేయాలని చూడటంపై ఆసుపత్రి వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి మూడో పట్టణ పోలీసులు మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు ఉద్రిక్తను కంట్రోల్ చేయడానికి ప్రయత్నించాగా చివరకు బేరంతో సద్దుమణిగింది ఇంతటి దారుణం జరిగినా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదని ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఒక నిండు ప్రాణం బలి కావడానికి కారణమైన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. ఆస్పత్రి యాజమాన్యాని వివరణ కోరగా పేషంట్ చేరి మూడు రోజులు అయ్యిందని ఆమెకు మైల్డ్ హాట్నార్ వచ్చిందని దాని వలన ఆమె చనిపోవడం జరిగిందని వెంటనే డాక్టర్లు స్పందించి బిడ్డను కాపాడగలిగామని తెలియజేశారు.



## ఏరు మారినా.. తీరు మారలే..!

**(మొదటి పేజీ తరువాయి ) :** 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో పాఠశాలల నిర్మాణం పనులు ఎక్కడి పనులు అక్కడే అర్ధాంతరంగా, అసంపూర్ణంగా నిలిచిపోయాయి. అయితే కూటమి ప్రభుత్వం నాడు-నేడు పథకం పేరును మార్చి మనబడి మన భవిష్యత్ అనే పేరు పెట్టింది. కానీ పేరు మార్చినా పాఠశాలల నిర్మాణం పనులు ప్రారంభించలేదు. మండలంలోని గూళ్యం, విరుపాపురం, బిలేహాల్, బాపురం గ్రామాల్లో పాఠశాలలో గదుల కొరత వేధిస్తుంది. గదులు లేకపోవడంతో రెండు, మూడు తరగతుల విద్యార్థులను ఒకే గదిలో కూర్చోబెట్టి ఉపాధ్యాయులు పాఠాలు చెబుతున్నారు. ఏ తరగతి విద్యార్థులకు పాఠాలు చెబుతున్నారో విద్యార్థులకు అర్థంగాక అయోమయానికి గురవుతున్నారు. మండలంలోని అర్థగేరి, నిట్రవట్టి, మెదేహాల్ తదితర పాఠశాలల్లో తాగునీరు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. పాఠశాలలో కనీస సౌకర్యాలు మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అసంపూర్ణంగా ఉన్న పాఠశాలల నిర్మాణం పనులను పూర్తి చేయాలని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

**నిధులు లేక నిర్మాణం పనులు ఆగిపోయాయి.- శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ,**

మండలంలో మొత్తం 35 పాఠశాలలు ఉన్నాయి. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో నాడు నేడు పథకం కింద మొదటి విడతలో 17 పాఠశాలలను ఎంపిక చేసి నిర్మాణం పనులు, కాంపౌండ్ నిర్మాణం పనులు, తాగునీరు తదితర అభివృద్ధి పనులు చేయడం జరుగుతుంది. రెండో విడతలో 23 పాఠశాలలు ఎంపిక చేయడం జరుగుతుంది. పాఠశాలల నిర్మాణణ పనులు ప్రారంభించడం జరిగింది. అప్పటి ప్రభుత్వం రెండో విడతలో నాడు నేడు పనులకు 15 శాతం వరకు నిధులు మంజూరు చేయడం జరిగింది. నిధులు ఉన్నంతవరకు నిర్మాణాలు చేపట్టాం. నిధులు మంజూరుకాకపోవడంతో నిర్మాణం పనులు ఆగిపోయాయి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం నాడు నేడు పూరు మార్చి మన బడి మన భవిష్యత్ అనే పేరును పెట్టింది. నిధులు మంజూరు చేయలేదు.

## నాగలి గీత లేదు.. జోడెడ్ల కాడి లేదు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** కాని జోడెద్దుల వ్యవసాయం కేవలం పంట పనిమాత్రమే కాదు అది గ్రామీణ ప్రకృతి సంస్థలకు ఒక ఆధారం. ఎద్దులతో పొలాన్ని దున్నడం ద్వార నేల శక్తి తగ్గదు. గడ్డి దానె ఆవేశాలను మళ్ళి నేలలో కలుపడం ద్వారా భూమి సారవంతం పెరుగుతుంది. రసాయానాల వినియోగం తగ్గే అవకాశం ఉంటుంది. ఈ ప్రయోజనాలు రైతులకు ఇప్పటికి గుర్తిండే విశేషాలే కాని జోడెద్దుల వ్యవసాయానికి పూనుకోవడం లేదు. ఇప్పటికైన ప్రభుత్వం వ్యవసాయ సంస్థలు, రైతు సంఘాలు కలిసి జోడెద్దుల వ్యవసాయాన్ని కాపాడేందుకు చర్యలు చేపట్టాలని నిపుణులు చూసిస్తున్నారు. పశువుల సంకరక్షణ ప్రోత్సాహాలు ఎద్దుల కొనుగోలుకు రైతులు సాంప్రదాయ వ్యవసాయ పద్దతులను ప్రోత్సాహించే ప్రత్యే పథకాలు వంటి చర్యలు తీసుకుంటే పురాతన వ్యవసాయ సంస్కృతి కొంతైన నిలిచే అవకాశం ఉంటుందని పెద్దలు చెబుతున్నారు. కాల చక్రమం ఎంత తిరిగిన నాగలి గీతలు చెరపలేని సత్యం ఏమిటంటే ఎద్దులు, రైతు భూమి ఇవన్ని కలిస్తే జీవన మూలాలు. జోడెద్దుల కనుమరుగుతున్న వాటి జ్ఞాపకాలు మాత్రం ప్రతి గ్రామంలోను రైతుల హృదయాలలో పదిలంగా ఉంటాయి. గ్రామ వ్యవసాయ వారసత్వాన్ని నిలబెట్టడానికి ఇప్పటికైన సమాజం ఒక అడుగు ముందుకు వేసి జోడెద్దుల వ్యవసాయానికి యువతను సంయుక్తంగా చేయాల్సిన అవసరం ఉంది.. ఈ తరం మారితే వచ్చే తరం ఎద్దులు, గేదెలు, ఆవులు ఇలా ఉంటాయని చెప్పుకోవాల్సిన పరిస్థితులు ఎదురు అవుతాయి. అందుకు ప్రభుత్వం స్వచ్ఛంధ సంస్థలు యువత ముందుకు వచ్చి ఎద్దుల వ్యవసాయాన్ని ప్రోత్సాహించడం ఎంతైన ఉందని ప్రభుత్వం అవసరమైన పథకాలు చేపట్టకుండా ఎద్దులతో చేసే వ్యవసాయాన్ని ప్రోత్సాహించవలసిన అవసరం ఎంతైన ఉంది. ఆ దిశగా ప్రభుత్వం అధికారులు, నాయకులు ప్రోత్సాహించాలని యువకులు కోరుతున్నారు.

## నేడే ఎమ్మిగనూరు జాతర..!

**(మొదటి పేజీ తరువాయి ) :** అనేక సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ క్రీడలు అందరినీ అలరించనున్నాయి. అంతేకాకుండా క్రికెట్, వాలీబాల్, ఫుట్‌బాల్, కబడ్డీ పోటీలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహి స్తారు. ఈ క్రీడా పోటీలకు వివిధ జిల్లాలకు చెందిన ఆటగాళ్లతో పాటు అంతరాష్ట్ర క్రీడాకారులు పాల్గొంటారు.

**- రైతుల సందడి..! :** జాతరలో రైతలకు ఉత్సాహ పరిచేందుకు రాష్ట్ర స్థాయి ఒంగోలు ఎద్దుల బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నారు. ఆంధ్ర,తెలంగాణ,కర్ణాటక ప్రాంతాల నుండి పలువురు తమ ఎద్దులను తీసుకువచ్చి బలప్రదర్శన పోటీల్లో పాల్గొంటారు. అంతేగాక సుమారు 20రోజుల పాటు ఎద్దుల అమ్మకాలు ఇక్కడ జోరుగా జరుగుతాయి. అలాగే రైతులకు అవసరమైన ఎద్దులబండ్లు, నాగళ్లు వంటి పనిముట్లు అమ్మకాలు జరుగుతాయి.

## ఉచిత హోమియో మందులు పంపిణీ

**(మొదటి పేజీ తరువాయి ) :** గురించి మాట్లాడటం ఇది ఎంత మాత్రమూ సరైనది కాదు అని తెలిపారు. డాక్టర్ అరుణ్ కుందవరం తన పరిశోధనలకు గాను ఢిల్లీలో అందుకున్న ఈ అవార్డును తన ప్రాంతంలో తన సొంత ప్రజల మధ్యలో తన కుటుంబయ సభ్యులతో కలిసి అందుకోవాలని ఆశించడం చాలా గొప్ప విషయం అన్నారు ఈ కార్యక్రమానికి విచ్చేసినందుకు టీజీ వెంకటేష్ గారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. శోభన్ బాబు మాట్లాడుతూ డాక్టర్ అరుణ్ గారు చక్కటి హోమియో మందులు పంపిణీ చేస్తున్నారని ఆయన కన్న తల్లిదండ్రులు ఎంతో అదృష్టవంతులని కొనియాడారు. ఎస్ టి బి సి కళాశాల ప్రిన్సిపాల్ సునీత రోజ్ డాక్టర్ అందుకున్న నేషనల్ మరియు ఇంటర్నేషనల్ అవార్డుల గురించి డాక్టర్ రచించిన పుస్తకాలను గురించి పరిచయం చేశారు. లిటిల్ ఫ్లోక్ ట్రస్ట్ సెక్రటరీ నీలిమ మాట్లాడుతూ డాక్టర్ అరుణ్ గారికి పేదల పట్ల ఎంతో జాలి ప్రేమ ఉన్నాయని నిస్వార్థంగా పేదలకు సేవ చేసే గొప్ప మనసు గలవాడని కొనియాడారు. గతంలో చాలా ప్రాంతాల్లో పోలీస్ డిపార్ట్మెంట్ వారికి పారిశుధ్య కార్మికులకు హెచ్ఐవి వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు, వృద్ధులు మరియు అనాథలకు ఆయన ఉచితంగా హోమియో మందులు పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం 18 సీజనల్ వ్యాధులు రాకుండా నివారణగా ఉచిత హోమియో మందులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రెవెన్యూ డిపార్ట్మెంట్ వారు జర్నలిస్టులు వీఆర్వో ఎన్జీవోలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మథర్ పేత్రా 50 వర్ధంతి వేడుకలు



**నందికొట్కూరు,జనవరి 4,ప్రభాతవార్త:** దీనసేవన సభ వ్యవస్థాపకులు సిస్టర్ మదర్‌పేత్రా 50వ వర్ధంతి వేడుకలను విమల ప్రొవిన్సియల్ సుపీరియర్ సిస్టర్ శిల్పా ఆధ్వర్యంలో వెంకాయపల్లె విమల ప్రొవిన్సియల్ హౌస్‌లో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూలు మేత్రాసన ఏపి స్కోపల్ వికార్ ఫాదర్ ప్రసన్నకుమార్ హాజరయ్యారు.మదర్ పేత్రా చిత్రపటానకి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మదర్‌పేత్రా సేవా తపన గురించి ఫాధర్ ప్రసన్నకుమార్ సంస్థ సిబ్బందితో మాట్లాడారు. సంస్థ కు నిస్వార్థ సేకు అందిస్తున్న సిబ్బందిని ఆదరిస్తూ నూతన సంవత్సరంలో ఇతరులకు సేవ చేసి జీవితం ధన్యం అవుతుందని సిస్టర్ శిల్పా సిబ్బందికి సూచించారు. అదే విధంగా మదర్‌పేత్రా ఆశయాలను వారి సేవలను పల్లెల్లో విస్తరించే విధంగా చూడాలన్నారు. అనంతరం సిబ్బందికి ఆటల పోటీలు నిర్వహించి సిసటర్ శిల్పా బహుమతులను అందజేశారు. చినానరుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విమల ప్రొవిన్సియల్ పరిపాలనా సిబ్బంది సిస్టర్లు ట్రీసా, నీతు, సారంగా, లీలావతి, దీప్తి, హౌస్ సుపీరియర్ జూలీ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్న సేవలో న్యాయమూర్తి





**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి 4, ప్రభాతవార్త :** శ్రీశైల మల్లన్న దర్శనార్థమై ఆదివారంనాడు ఏపి హైకోర్టు న్యాయమూర్తి సుబేహెందు సమంతత దంపతులు శ్రీశైలంకు చేరుకున్నారు. వారికి ఆలయ రాజగోపురం వద్ద శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు, అర్చకులు, సాదర స్వాగతం పలికారు. శ్రీస్వామి అమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు చెసుకున్నారు.తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేధాశీర్వచనము వల్లించగా అర్చకస్వాములు తీర్థ ప్రసాదములు అందజేసారు. ఆలయ ఈఓ ఎం.శ్రీనివాసరావు న్యాయమూర్తి దంపతులుకు శేష వస్త్రములతో సత్కరించి లడ్డుప్రసాదములు అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.

## ఆదోని జిల్లా కోసం రిలే దీక్షలో రామదుర్గం గ్రామ రైతులు




**ఆలూరు,జనవరి 4, ప్రభాతవార్త:** ఆదోని జిల్లా ప్రకటించేంత వరకు పోరాటం ఆగదని వైసిపి ఎమ్మేల్యే సోదరుడు బూషినే వెంకటేష్, ఆలూరు నియోజకవర్గం వైసిపి నేత వీర విక్రాంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్తానిక పాత బస్టాండులో ఆదోని జిల్లాగా కోరుతు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 24వ రోజుకు చేరుకున్నాయి. చిప్పగిరి మండలం రామదుర్గం గ్రామానికి చెందిన రైతులు దీక్షలో పాల్గొన్నారు. గత కొన్ని ఏళ్ళుగా ఆదోని జిల్లాను కోరుతున్నారని ప్రజల ఆకాంక్షను తప్పని సరిగా ప్రభుత్వం పరిగణంలోకి తీసుకోవాలని జేపీసీ కత్తి రామాంజనేయులు, భూపేష్, చంద్రకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పూల రామాంజనేయులు, సి.పి.ఐ. నాయకులు రామాంజనేయులు కోరారు.

## జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభించిన సి.ఐ.



**ఆస్పరి,జనవరి 4,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఆస్పరిలో సంక్రాంతి పండుగ సంధర్భంగా మాజీ క్రికెటర్ అంజి జ్ఞాపకార్థకంగా జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆర్గనైజర్లు అక్బర్, రంజిత్, మసాలరవి, సంజన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆస్పరి సి.ఐ. గంగాధర్ ముఖ్య అతిథులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు క్రీడా పోటీలను స్నేహపూరిత వాతావరణంలో ఆడాలని గెలుపు ఓటమిలను సమాననంగా చూడాలనన్నారు. క్రికెట్ పోటీలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి దాతలు రాళ్ళదొడ్డి గఫూర్ 30,016, రెండవ బహుమతి 20,016 మేకల రంగనాథ్ యాదవ్, మూడవ బహుమతి సి.ఐ.గంగాధర్ అందజేయనునన్నట్లు తెలిపారు. గ్రామ పెద్దలు రామలింగప్ప యాదవ్, తిమ్మ , సంజప్ప, రామకృష్ణ, సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఎమ్మేల్యేను కలిసిన వైసిపి నాయకులు



**ఆలూరు,జనవరి 4,ప్రభాతవార్త:** హైదరాబాద్ స్టార్ ఆసుపత్రిలో మోకాళ్ళకు శస్త్ర చికిత్సలు చేయించుకున్న ఆలూరు నియోజకవర్గం ఎమ్మేల్యే బూషినే విరుపాక్షిని హైదరాబాద్‌లో ఆదివారం వైయస్సార్ పార్టీ సమాచార చట్టం విభాగం జిల్లా ఉపాధ్యాక్షులు కొట్టాలరాజు, కురువెల్లి ఏసప్ప, నగరదోన శ్రీరాములు, కొట్టాల ప్రమోద్, అత్తిబెళగల్ గుడిదప్ప రాజు కలిసి ఆరోగ్య పరిస్థితని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని కోరారు.

## ఎమ్మేల్యే విరుపాక్షిని పరామర్శించిన నాయకులు



**ఆస్పరి, జనవరి 4, ప్రభాతవార్త:** ఇటీ వలే మోకాలు ఆపరేషన్ చేయించుకున్న ఆలూరు ఎమ్మేల్యే విరుపాక్షిగౌడ్‌ను ఆస్పరి మండల నాయకులు హైదరాబాదు లో ఎమ్మేల్యేను కలిసి పరామర్శించారు. వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుడిసె మహానంది, జిల్లా యూత్ వింగ్ అధ్యక్షులు మసాల ప్రకాష్ ఆదివారం ఎమ్మేల్యేను కలిసి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆరోగ్యంగా రావాలని కోరారు. వైసిపి తెవుల ప్రకాష్ యాదవ్, వాలెంటరీ వింగ్ శివ,భరత్, దేవరింటి రంగస్వామి పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**మహానంది, జనవరి 4, ప్రభాతవార్త:** సాగుచేసిన పంటకు గిట్టుబాటు ధరలేకపోవడంతో అప్పుల ఊబిలో చిక్కుకున్న రైతు చికిత్స పొందుతూ కోలుకోలేక తుదిశ్వాస వదిలాడు. నంద్యాల జిల్లా మహానంది మండలంలోని నందిపల్లె గ్రామానికి చెందిన సద్దాల రాంపుల్లయ్య (44) అనే రైతు రెండు రోజుల క్రితం పురుగుల మందు తాగారు. గుర్తించిన కుటుంబ సభ్యులు నంద్యాల ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక మృతిచెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. భార్య పద్మావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## భూ సమస్యల నివారణ కొరకే రీ సర్వే



**నందవరం, జనవరి 4, ప్రభాతవార్త:** మండలంలో ప్రతిఒక్క రైతు భూ వివాదాలు, భూ కొలతల సమస్యల నివారణ కొరకే కూటమి ప్రభుత్వం గ్రామ గ్రామాన రీ సర్వే చేపడుతుందని నందవరం మండల తహశీల్దార్ కె శ్రీనివాసులు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కనకవీడు గ్రామంలో మూడవ విడతలో భాగంగా రీ సర్వే చేపట్టారు. వారు మాట్లాడుతూ రైతులకు భూమి రికార్డులు సరిగా లేకపోవడం, సరిహద్దులు చెరిగిపోవడం వల్ల వచ్చే భూ తగాదాలను శాశ్వతంగా శాశ్వత పరిష్కారం ఉంటుందన్నారు. భూమి యజమానులకు వారి భూమిపై పూర్తి హక్కులు కల్పించడం జరుగుతుందన్నారు. డిప్యూటి తహశీల్దార్ మహేష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రవీందర్‌రెడ్డి, గ్రామ రెవిన్యూ అధికారి రాఘవేంద్ర, గ్రామ సర్వేర్లు చిన్నకొత్తిలి సత్తిరెడ్డి, పెద్దకొత్తిలి ఆదిశేషు, కనకవీడు సర్పంచ్ ఉదయ్ గౌడ్, రైతులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పాలిట నడిపించే దేవుడు పబ్బతి వేణు



**నంద్యాల, జనవరి 4, ప్రభాతవార్త ప్రతినిధి:** దివ్యాంగుల పాలిట పబ్బతి వేణు కనిపించేదేవుడని రాయలసీమ దివ్యాంగుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు సుబ్బయ్య అన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం దివ్యాంగులు పబ్బతి వేణును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పబ్బతి వేణు పదిమంది దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, దుస్తులు, ఇతర వస్తువులను అందజేశారు. దివ్యాంగుల రాయలసీమ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతిఏడాది పబ్బతి వేణు మాకు దివ్యాంగులకు ఆర్థికసాయం అందజేస్తు మమ్ములను ఆదుకుంటున్నారని ఆయన చెప్పారు. ఈ ఏడాది కూడ పదిమంది దివ్యాంగులకు ట్రైసైకిళ్ళతో పాటు దుస్తులు, ఇతర వస్తువులు అందజేశారని ఆయన తెలిపారు. అందుకే మా దివ్యాంగుల పాలిట పబ్బతి వేణు కనిపించేదేవుడని ఆయన తెలిపారు.

## రైతులకు న్యాయం జరగాలి



**చాగలమర్రి, జనవరి 4, ప్రభాతవార్త:** జిల్లాలో మొక్కజొన్న, వరి సాగుచేసిన రైతులకు న్యాయం జరగాలని రైతులు చేపట్టే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని భారత్ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు గడ్డం పెద్ద అంకాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ నేడు చేపట్టనున్న రైతుల నిరసన కార్యక్రమానికి రైతులు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. జిల్లా కేంద్రమైన నంద్యాల టెక్కెమార్కెట్‌యార్డు నుండి కలెక్టర్ ఆఫీసు వరకు భారత్ కిసాన్ సంఘ్ ఆద్వర్యంలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయడం జరుగుతుందన్నారు. రైతులు ఈకార్యక్రమానికి భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

## బాల కార్మిక చట్టాలు వీరికి వర్తించవా..?



**నంద్యాల, జనవరి 4, ప్రభాతవార్త ప్రతినిధి:** చదువుకోవాల్సిన పిల్లలు ఉదయం 9.30 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు మెగా బజార్లలో పనిచేయించడం నేరం కాదా బాల కార్మిక చట్టాలు వీరికి వర్తించా అని పలువురు చర్చించు కుంటున్నారు. నంద్యాల పట్టణం టీటీడీ కళ్యాణమండప సమీపంలో ఉన్న మెగా బజార్‌లో అంతా 18 సంవత్సరాలలోపు పిల్లలతో పని చేయిస్తున్నారు. చదువుకోవాల్సిన పిల్లలతో పనిచేయించుకుంటున్న షాపు యజమాని ఆ యొక్కషాపుకు నంద్యాల చట్టుపక్కల నుండి ఎంతో మంది వినియోగదారులు బట్టలు కొనుక్కోని వెళ్తుంటారు. అధికారుల కూడ వచ్చి వెళ్తుండవచ్చు కానీ ఆ పిల్లలు పనిచేసినటువంటి గ్రహించని ఆ పిల్లలు బంగారు భవిష్యత్తును కాపాడాల్సిన వారు ఎందుకు చూసి చూడనట్లు ఉంటున్నారు. ఇప్పటికైనా అధికారులు తనిఖీ చేసి తగుచర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## వెలుగు నింపేది విద్య ఒక్కటే

**– డీఎస్పీ**




**చాగలమర్రి, జనవరి 4, ప్రభాతవార్త:** విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేది విద్య ఒక్కటేనని ఆ ఏకాగ్రతతో పట్టుదలతో ఇష్టంతో చదివితేను ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ పేర్కొన్నారు. ఆదివారం చాగలమర్రి పట్టణంలోని శ్రీవాసవీ జూనియర్ కళాశాలలో కరస్పాండెంట్ రమణగుప్తా ఆధ్వర్యంలో 47వవార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిదిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి విద్యనేర్పిన గురువులకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. మన చదువుకున్న చదువుకు విలువ వచ్చినప్పుడే తల్లిదండ్రులు కూడ గర్వపడతారన్నారు. బాల్యజీవితంలోనే చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు నడిపి మార్గంలో నడిచి నేటి సమాజానికి ఉపయోపడేలా తయారవ్వాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో అమ్మాయిలు తమ వ్యక్తిగత విషయాలు పెట్టరాదన్నారు. అడ పిల్లలు ఎక్కడ అపదలో ఉన్న కూడ శక్తియాప్ 112 కాల్‌ను ఉపయోగిస్తే పోలీసులు వెంటనే అక్కడికి చేరుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం వివిధ రకాల ఆటల పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులను అందజేశారు. అలాగే విద్యార్థులు విద్యార్థినిలు పలుసాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అకర్శించాయి. పూర్వపు రిటైర్డు ప్రిన్సిపాల్స్‌ను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఉపాధ్యాయ సంఘాల గౌరవ అధ్యక్షులు ఒంటెరు శ్రీనివాసరెడ్డి, వాసవీ విద్య సమాజం గౌరవాధ్యక్షుడు మురికి వేణుగోపాల్, అధ్యక్షులు శివప్రసాద్, ఫృధ్వి నారాయణరెడ్డి, రఘురాం, కార్యదర్శులు విద్యాసాగర్, రామశేషయ్య, చాణిక్య, సత్యనారాయణ,ప్రిన్సిపాల్ ఓబులేసు, షాబుద్దిన్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలకే పెద్దపీట



**మహానంది, జనవరి 4, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలకే పెద్దపీట వేసే సిద్దాంతం కొనసాగుతుందని కెసీ కెసికెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి అన్నారు. ఆదివారం మహానందిలోని ఎస్‌విఆర్ కళ్యాణమండపంలో తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన ఉత్తమ కార్యకర్త ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీని అధికారంలో తీసుకురావడానికి కార్యకర్తలు చేసిన సేవలు ఏనలేనివన్నారు. సుపరిపాలన తొలి అడుగులో వారి సేవలను గుర్తించి టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ వారి సేవలను గుర్తించి ఉత్తమ కార్యకర్త ప్రశంస పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు కంచర్ల శివశంకర్ చౌదరి, టీడీపీ మాజీ అధ్యక్షులు ఉల్లి మధు, క్లస్టర్ ఇంచార్జీ నరాల చంద్రమౌళిశ్వర్‌రెడ్డి, యూనిట్ ఇంచార్జీ బాష్యం రాముడు గౌడ్, టీడీపీ నాయకులు క్రాంతికుమార్ యాదవ్, మాజీ మండల అధ్యక్షులు నాగభూపాల్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, టీడీపీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాసవీమాత అన్నదాన సత్రం చైర్మన్‌గా పువ్వాడి భాస్కర్ నియామకం



**కొత్తపల్లె, జనవరి 4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొలనుభారతి క్షేత్ర పరిసరాల్లో ఉన్న వాసవీ అన్నదాన సత్రం చైర్మన్‌గా నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆత్మకూరుకు చెందిన పువ్వాడి భాస్కర్‌ను ఆ సంఘం నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం వాసవీ అన్నదాన సత్రం నందు చైర్మన్ ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్నికైన చైర్మన్ పువ్వాడి భాస్కర్ మాట్లాడుతూ కొలనుభారతి క్షేత్రానికి అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తులకు అన్నదానంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటామన్నారు. అన్నదాన సత్రాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషిచేస్తానన్నారు. అనంతరం అన్నదానం సత్రం నూతన అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం నిర్వహించారు. అనంతరం ఆయనను ఆ సంఘం నాయకులు పూలమాలలు దుశ్శాలువలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో శ్రీశైల వాసవీసత్రముల సముదాయాల ప్రధాన కార్యదర్శి ఇల్లూరు లక్ష్మయ్య, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కర్నూలు జిల్లా అధ్యక్షులు నాగేళ్ళ రాజగోపాల్, శ్రీశైల వాసవీసత్ర సముదాయాల కార్యదర్శి పేరుమాళ్ళ సుబ్రమణ్యం, ఆత్మకూరు, నందికోట్కూరు ఆర్యవైశ్యసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఏపీలో నియోజకవర్గాల పునర్విభజనకు కదలిక

**నంద్యాల, జనవరి 4, ప్రభాతవార్త ప్రతినిధిః** ఏపీలో నియోజకవరా్గల పునర్విభజనకు కదలిక వచ్చింది. 2026 నాటికి నియోజకవర్గాల పునర్విభజన ఖాయమని తేలింది. వాస్తవానికి 2014 విభజనతోనే నియోజకవర్గాల పునర్విభజన జరగాలి. ఇప్పుడున్న సంఖ్య పెరగాలి కానీ అలా జరగలేదు. దానికి రక రకాల కారణాలున్నాయి. ముఖ్యంగా జనగణనతోపాటు మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం తరువాతనే పునర్విభజన అని సంకేతాలు వచ్చాయి. అయితే జన గణనతో పాటు మహిళా బిల్లు అమోదం పొందడంతో 2026లో నియోజకవర్గాల పునర్విభజన అని స్పష్టం అవుతుంది. అదే జరిగితే ఏపీలో అదనంగా మరో 50 నియోజకవర్గాలు ఏర్పాటు కానున్నాయి. దీంతో అసెంబ్లీ స్థానాల సంఖ్య 225కు పెరగనున్నాయి. అదేజరిగితే రాజకీయ అశావాహులకు కొంతవరకు అవకాశాలు మెరుగుపడినట్టే. విభజన చట్టంలో 2014లో రాష్ట్ర విభజన జరిగింది. 175 అసెంబ్లీ స్థానాలతో పాటు 25 పార్లమెంటు సా ్థనాలతో నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పాటు అయింది. ప్రత్యేక పరిసి ్థతుల్లో రాష్ట్ర విభజన జరగడంతో పాలనా వికేంద్రీకరణ అవసరమని అప్పటి విభజన బిల్లులో స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజనతో నియోజకవర్గాల సంఖ ్య పెరగాలని అందులో పొందుపరిచారు. రాష్ట్ర విభజన జరిగిన పది సంవత ్సరాలు అవుతున్నా నియోజకవర్గాల పునర్విభజన జరగలేదు. నియోజకవర్గాల సంఖ్య పెరగలేదు. కానీ 2026 నాటికి నియోజకవర్గాల పెంపు అనివార్యమని తెలుసో ్తంది ఈమేరకు కేంద్ర ప్రభుత్వం కూడ సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. నియోజకవర్గాల పునర్విభజన నేపథ్యంలో ప్రతి లోక్‌సభ స్థాన పరిధిలో రెండు అసెంబ్లీసీట్లు పెంచాలన్న ఆలోచన ఉంది. కొద్దిరోజుల్లో జనగణనతో పాటు మహిళా బిల్లు కూడ అమోదం పొందనుంది. 2026లో జనగణనను పూర్తిచేసి వెనువెంటనే మహిళా బిల్లును సైతం అమోదం పొందాలని ప్రభుత్వం భావిస్తుంది అటుతరువాత నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ప్రారంభం కానుంది.

**ఆశావహుల్లో ఆశలుః.** ప్రస్తుతం ఏపీలో టీడీపీ, వైసీపీ, జనసేన, బిజెపి, కాంగ్రెస్, వామపక్షాలున్నాయి. టీడీపీ కూటమిలో బిజెపి, జనసేన ఉంది. ప్రతిపక్ష హోదా దక్కకుండా ప్రధాన ప్రతిపక్షపార్టీ మాత్రం వైసీపీ అదేసమయంలో కాంగ్రెస్‌తో పాటు వామపక్షాలు కూడ ఉన్నాయి. అయితే అన్నిపార్టీల్లో నాయకులు ఆశావహులుగా ఉన్నారు. ప్రధానంగా టీడీపీ కూటమి, వైసీపీలో ద్వితీయశ్రేణి నాయకులు సైతం చట్టసభలకు ఎన్నిక కావాలని భావిస్తున్నారు. ఒకవేళ పునర్విభజనతో 50 అసెంబ్లీస్థానాలు పెరిగితే అన్నిపార్టీల్లో ఉన్న ఆశావాహులకు చాన్సు దక్కే అవకాశం ఉంది. అందుకే ఏపీ నేతలు నియోజకవర్గాల పునర్విభజనపై ఎన్నో ఆశలుపెట్టుకున్నారు. 2026నాటికి ఇది కార్యరూపం దాల్చుతుందని తెలపడంతో సంతోషపడుతున్నారు.

## దివ్యాంగులైన పిల్లలు చదువులో రాణించాలి

**– ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అర్చన**

**ఆదోనిలీగల్, జనవరి 04, ప్రభాతవార్త;**



దృష్టి లోపం ఉన్న దివ్యాంగులైన పిల్లలు చదువులో రాణించాలని ఆదోని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అర్చన పేర్కొన్నారు. లూయిస్ బ్రెయిలీ జన్మదినం సందర్భంగా మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన కార్యక్రమాన్ని పట్టణంలోని తిరుమలనగర్ భవిత స్కూల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి జి.అర్చన పాల్గొని మాట్లాడారు. దివ్యాంగులైన పిల్లలను వారి తల్లిదండ్రులు ఎలాంటి వ్యత్యాసాలు చూపకుండా వారికి కూడా చదువు చెప్పించాలని, వారి కోసం లూయిస్ బ్రెయిలీ లిపిని కొనుగొ న్నారన్నారు. అది వారి అభ్యున్నతికి తోడ్పడుతుం దన్నారు. వారు ప్రయోజకులుగా అయ్యే అవకాశం ఉందని, వారినే కాకుండా వికలాంగులను కూడా చిన్నచూపు చూపడకుండా తల్లిదండ్రులు వారి బాగోగులను చూసుకోవాలన్నారు. బ్రెయిలీ లిపి ఆరు చుక్కల ఆధారంగా రూపొందించ బడిందన్నారు. భవిత కరస్పాండెంట్ శాంతకుమార్, విష్ణుకశ్యప్ పాల్గొన్నారు.

## నికోలస్ మధురోను విడుదల చేయాలి

**– సీపీఎం నాయకుల డిమాండ్**



**ఆదోనిలీగల్, జనవరి 04, ప్రభాతవార్త;**
లాటిన్ అమెరికా దేశమైన వెనిజులా దేశంపై అమెరికా ఉగ్రదాడి చేయడం సరైంది కాదని, అమెరికా నిర్బంధంలో ఉన్న వెనిజులా అధ్యక్షులు నికోలస్‌మధురో, అతడి భార్యను వెంటనే విడుదల చేయాలని సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు పి.ఎస్.గోపాల్, మండల కార్యదర్శి లింగన్న, తిప్పన్న అన్నారు. ఈ మేరకు ఆదివారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదోనిలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా తన ఆధిపత్యం కోసం బలహీనమైన దేశాలపై యుద్ధాలు ప్రకటిస్తూ స్వలాభం కోసం ఆ దేశ ప్రజలపై దాడులు చేయడం పరిపాటిగా మారిందన్నారు. ప్రస్తుతం వెనిజులా అధ్యక్షుడిగా కొనసాగుతున్న నికోలస్ మధురో, అతడి భార్య సిలియాఫ్లోరెస్‌ను కూడా అమెరికా సైజన్యం నిర్బంధంలో ఉంచుకుని వెనిజులలో తన ఆధిపత్యం, చమురు కోసం భయపెట్టాలని చూస్తోందన్నారు. ఇప్పటికే ప్రపంచ దేశాలన్నీ కూడా వెనిజులపై అమెరికా దాడిని ఖండిస్తున్నాయన్నారు. ఐక్యరాజ్య సమితి కూడా ఖండించిందన్నారు. అమెరికా తన సామ్రాజ్యవాదాన్ని విడనాడాలని, లేనిపక్షంలో తీవ్ర ప్రతిఘటన ఎదురుగాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ పట్టణ, మండల నాయకులు కృష్ణమూర్తి, బాషా, తిక్కప్ప, డీవైఎఫ్ఐ నాయకులు రాజు, ఆటో యూనియన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 9న మండల పరిషత్ కార్యాలయంలో బహిరంగ సభ

**దేవనకొండ, జనవరి 04, ప్రభాతవార్త;**



ఈనెల 9వ తేదీన మండల పరిషత్ కార్యాలయ (ఎంపీడీఓ) ఆవరణలో 19వ విడత సామాజిక తనిఖీ బహిరంగ సభను ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీఓ రాజునాయక్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 01-04-2024 నుంచి 31-03-2025 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో చేపట్టిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బృందం వారు గతేడాది 24-11-2025 నుంచి 07-01-2026 వరకు 19వ విడత సామాజిక తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. సామాజిక తనిఖీ బృందం వారు తనిఖీ చేసిన ఉపాధి పనులు, వివిధ కన్వర్జెన్స్ పనులకు సంబంధించి గ్రామాల్లో వచ్చిన అంశాలు, అభియోగాలను చర్చించేందుకు ఈనెల 9వ తేదీన ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, ఉపాధి కూలీలు హాజరుకావాలని కోరారు.

## 9 వరకు రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తాం

**దేవనకొండ, జనవరి 04, ప్రభాతవార్త;**



మండలంలో రీ సర్వే జరిగిన ఎస్.తిమ్మాపురంకు 181, పొట్లపాడుకు 871 కొత్త రాజముద్రతో కూడిన కొత్త పాసు పుస్తకాలు మంజూరైనట్లు తహసీల్దార్ సుదర్శనం ఆదివారం తెలిపారు. మొత్తం 1052 పాసు పుస్తకాలు వచ్చినట్లు చెప్పారు. ఈనెల 9వ తేదీ వరకు ఈ పుస్తకాలను ఆ గ్రామాల రైతులకు పంపిణీ చేస్తామన్నారు. రైతులు కొత్త పాసు పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం మండలంలోని కుంకనూరు, గుండ్లకొండ, వెలమకూరు గ్రామాల్లో రీ సర్వే జరుగుతుందన్నారు.

## కడుపుబ్బ నవ్వించిన జబర్దస్త్



**కర్నూలు సిటీ, జనవరి 4, ప్రభాతవార్త :**
ఆదివారం రాత్రి టీజీవి కళాక్షేత్రంలో 2026 సంవత్సరం మొదటి ప్రదర్శనగా జబర్దస్త్ ఏర్పాటు చేశారు పారిశ్రామికవేత్త బీవీ రెడ్డి మాంటిసోరి విద్యాసంస్థల అధినేత కెవిఎన్ రాజశేఖర్ రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి పుల్లయ్య జ్యోతి ప్రజ్వలనం చేసి జబర్దస్త్ కళాకారులు వినోదిని గడ్డం నవీన్ అప్పారావు లను శాలువలతో సత్కరించారు రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి పుల్లయ్య మాట్లాడుతూ ఈ సంవత్సరం మొత్తం శ్రోతలకు ఆనందం వినోదం అందించే విధంగా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు పారిశ్రామికవేత్త బీవీ రెడ్డి మాట్లాడుతూ కళ పూర్వజన్మ సుకృతం అని కళాకారులు తమ సుకృతాన్ని పరీక్షించుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలు జరుగుతాయన్నార టీజీ వెంకటేష్ ప్రోత్సాహంతో పీజీవి కళాక్షేత్రం ఏర్పాటయిందని ప్రతి ఆదివారం కార్యక్రమాలు ఉంటాయన్నారు కళాక్షేత్రం అధ్యక్షులు కళాకారులకు స్వాగతం పలుకుతూ వినోద కేంద్రంగా టీజీవి కళాక్షేత్రాన్ని మార్చడానికి కృషి చేస్తామన్నారు. జబర్దస్త్ కళాకారులు వినోదిని అప్పారావు నవీన్ వివిధ సన్నివేశాలు ప్రదర్శిస్తూ శ్రోతలను కడుపుబ్బ నవ్వించారు రెండు గంటలకు ఈ కార్యక్రమం ప్రేక్షకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు కార్యక్రమంలో కన్వీనర్ల హినాయత్ మియా యాగంటి ఈశ్వర్ కె.వి.రమణ జీవి శ్రీనివాస్ రెడ్డి వాల్మీకి రాముడు సంఘ ఆంజనేయులు పాల్గొన్నారు

## అంబేద్కర్ గురుకులంలో స్థలపరిశీలన చేసిన స్విట్జర్లాండ్ ప్రతినిధి




**వెల్దుర్తి, జనవరి 4, ప్రభాతవార్త :**
డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకులం పాఠశాలను ఆదివారం కన్యశాంతి ఆశ్రమ బృందం స్విట్జర్లాండ్ ప్రతినిధి జోహాన్స్‌తో కలిసి సందర్శించారు.వారు కర్నూలు జిల్లా అంబేద్కర్ గురుకులం కో-ఆర్డినేటర్ శ్రీదేవి,పాఠశాల ప్రిన్సిపాల్ జి.లక్ష్మీప్రసూన,పాఠశాల ఛైర్మెన్ బాబురావుతో ఆశ్రమ బృందం వారు మాట్లాడారు.తాము సస్టెయినబుల్ గార్డెన్,రెయిన్ ఫారెస్టును ఏర్పాటుచేసేందుకు స్థల పరిశీలనకు వచ్చామన్నారు.

## తిక్కారెడ్డిని కలిసిన సినీ దర్శకుడు తేజ



**మంత్రాలయం, జనవరి 04, ప్రభాతవార్త;**
టీడీపీ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డిని ఆదివారం ప్రముఖ సినీ దర్శకుడు తేజ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తేజను తిక్కారెడ్డిని సాదరంగా ఆహ్వానించారు. ఇరువురు యోగక్షేమాలు తెలుసుకున్నారు. తేజను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి, పన్నాగ వెంకటేష్, అమర్‌నాథ్‌రెడ్డి, విజయరామిరెడ్డి, సుధీర్‌రెడ్డి, వ్యాసప్పస్వామి, యోబు, వట్టెప్ప, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరగట్టు మాల మల్లేశ్వరస్వామి వారికి వారపు పూజలు

**హొళగుంద, జనవరి 04, ప్రభాతవార్త;**



రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు మాల మల్లేశ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం వారపు పూజలు నిర్వహించారు. స్వామివారికి ఉదయం నుంచి అభిషేకం, బిల్వార్చన, బండారు అర్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆకుపూజ, కార్తీకమాసం ముగింపు సందర్భంగా మహిళలు దీపాలు వెలిగించారు. అర్చకులు పంపస్వామి, మహేష్‌స్వామి పూజలు నిర్వహించారు. చిన్నారులు కుంకుమ, బండారు అంటించారు. వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

## మంత్రాలయంలో నిర్మల తుంగభద్ర అభియాన్ పాదయాత్ర




**మంత్రాలయం, జనవరి 04, ప్రభాతవార్త;**
నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో నిర్మల తుంగభద్ర అభియాన్ పాదయాత్ర కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. జనసేన పార్టీ నాయకులు బొలిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. శ్రీ రాఘవేంద్ర సర్కిల్ నుంచి హెచ్ఆర్‌బీ కళ్యాణ మండపం వరకు ఈ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాల్లో భాగంగా మనగుడి-మన నది కార్యక్రమం చేస్తున్నామన్నారు. తుంగభద్ర నది నీటిని కలుషితంగాకుండా చూడడమే ముఖ్య ఉద్దేశమన్నారు. కర్ణాటకలోని శృంగేరి నుంచి మంత్రాలయం వరకు పాదయాత్ర చేసినట్లు చెప్పారు. తుంగభద్ర నీటి ప్రాముఖ్యాన్ని రాబోయే తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బసవరాజుపాటిల్ మీరాపూర్, మహిమపాటిల్, లలితారాణి, రంగదేవర రాయలు, చల్లా అరుణ్, ఆనందం మల్లిగవాడి, పవన్‌కుమార్, సంతోష్ కేలోజీ, ఆంజనేయులు, కుమారస్వామి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు ఏపీ ఫార్మర్ రిజిష్టర్‌లో పేరు నమోదు చేసుకోవాలి



**గోనెగండ్ల, జనవరి 4, ప్రభాతవార్త :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న రైతు సంక్షేమ పథకాలు రైతులకు వర్తించాలంటే ప్రతి రైతు తప్పనిసరిగా ఏపీ ఫార్మర్ రిజిష్టర్‌లో పేరు నమోదు చేసుకోవాలని ఏడీఏ మహమ్మద్ ఖా ద్రీ,ఏవో హేమలత కోరారు.ఆదివారు వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి రైతుకు 11 అంకుల సంఖ్యను ఇవ్వడం జరుగుతుందన్నారు.గోనెగండ్ల మండలంలో పీఎం కిసాన్ రైతుల సంఖ్య 15,119 మంది ఉన్నారని అందులో 12,422 మంది మాత్రమే ఫార్మర్ రిజిష్టర్ చేయించుకున్నారని తెలిపారు.మిగిలిన 2,697 మంది రైతులు తమ పేర్లను ఇంకా రిజిష్టర్ చేయించుకోలేదన్నారు.కావున రిజిష్టర్ చేయించుకోని వారు తమ సమీపంలోని రైతు సేవా కేంద్రాలలో సిబ్బందిని సంప్రదించి రిజిష్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## లోక కల్యాణం కోసం పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి 4, ప్రభాతవార్త :**



లోక కల్యాణం కోసం దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది. భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## కూటమి ప్రభుత్వం ఆదోని జిల్లాగా ప్రకటించాల్సిందే



**ఆదోని జనవరి 4 ప్రభాతవార్త:** ఆదోని జిల్లాగా ప్రకటించాల్సిందేనని ఆదోని జిల్లా ఏర్పడే వరకు మా పోరాటం ఆగదని తెర్నేకల్ సురేందర్ రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు, జేఏసీ ఆధ్వర్యంలో 50 రోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఆదివారం ఆయన సందర్శించారు, ఆదోని జిల్లా ఉద్యమానికి పోరాటం చేస్తున్న ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ జేఏసీ కమిటీ వారికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆయన అందించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు నియోజకవర్గాల ప్రజల కోరిక ఆదోని జిల్లానే లక్ష్యంగా అన్ని నియోజకవర్గాల్లో ప్రజలు సొంతంగా ఉద్యమ బాట చేపట్టారని, ఐదు నియోజకవర్గాలు అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లా కావాల్సిందేనని ఈ సందర్భంగా జిల్లా సాధన సమితి వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున ముందుంటామని హామీ ఇచ్చారు. వైకాపా నాయకులు హలిగేర కేశం వెంకట రెడ్డి, ఐనకల్లు రామిరెడ్డి, గుమ్మ రాళ్ల రామంజిని, ఎల్లార్తి అశోక్ కుమార్ రెడ్డి, యాటకల్లు శ్రీనివాసరెడ్డి, జేఏసీ నాయకులు రఘురామయ్య, నరేంద్ర యాదవ్, అయ్యాలప్ప, గోపాల్ ఆచారి, మరియు యం.ఆర్.పి.యస్. నాయకులు జగన్, హనుమంతు, బాలస్వామి, మాల మహానాడు నాయకులు దాసరి నరేష్, గోవిందరాజులు, పాల్గొన్నారు.

## నేడు వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీలో గ్రామసభ

**వెల్దుర్తి, జనవరి 4, ప్రభాతవార్త :** వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీలో ఈనెల5న సోమవారం గ్రామసర్పంచ్ యం.శైలజ అధ్యక్షతన గ్రామసభ నిర్వహిస్తున్నట్లు గ్రామపంచాయతీ ఇఓ కె.లక్ష్మీనాథ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. వార్డుసభ్యులంతా హాజరవ్వాలని ఆయన కోరారు. ఈ గ్రామసభలో అజెండాలో ఉన్న అంశాలపై చర్చ ఉంటుందన్నారు.

## ఆధ్యాత్మిక గ్రంథం విడుదల



**వెల్దుర్తి, జనవరి 4, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ కార్యాలయంలో అధ్యక్షులు వి.యం.హరిసంహనాయుడు అధ్యక్షతన ఆదివారం హనుమాన్ భక్తులు బలిజ శ్రీరాములు రచించిన శ్రీనెట్టి కంటి ఆంజనేయస్వామి మండలదీక్ష పూజా విధానంకు సంబంధించిన ఆధ్యాత్మిక గ్రంథంను విడుదల చేశారు. హరిసింహనాయుడు మాట్లాడుతూ ఈ గ్రంథాన్ని భక్తులు నిత్యం పఠిస్తే వారికి మేలు జరుగుతుందన్నారు.ఆ ఆంజనేయస్వామి ఆశీస్సులు అందరికి ఉంటాయన్నారు. హెల్పిగ్‌హ్యాండ్స్ సొసైటీ సభ్యులు రామానాయుడు పాల్గొన్నారు.

## పూర్వపు విద్యార్థులందరిని ఏకతాటిపై తీసుకురావడమే లక్ష్యం



**వెల్దుర్తి, జనవరి 4, ప్రభాతవార్త :** వెల్దుర్తి జిల్లాపరిషత్ ఉన్నత(ప్రస్తుత బాలుర)పాఠశాలలో చదువుకున్న పూర్వపు విద్యార్థులందరిని ఏకతాటిపై తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్దుర్తి జిల్లాపరిషత్ హైస్కూల్ పూర్వపు విద్యార్థుల సేవాసంఘం ఉపాధ్యక్షులు,మల్లెపల్లి సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.స్థానిక బాలికల ఉన్నతపాఠశాల ఆవరణలో ఆదివారం పూర్వపువిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం సేవాసంఘం ఆధ ్వర్యంలో నిర్వహించారు. రిటైర్డు ఉపాధ్యాయులు జి.శంకరయ్య,క్రిష్ణమోహన్‌రెడ్డి,ప్రముఖ సీనియర్ జర్నలిస్టు బురానుద్దీన్, సేవాసంఘం మాజీ అధ్యక్షులు వావిలాల క్రిష్ణమూర్తి, సెక్రటరీ రవిశంకర్,ట్రెజరర్ లక్ష్మయ్య,సంఘం ఉపాధ్యక్షులు హెచ్‌ఎం ఖాజాబేగ్‌లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.అతిథులు మాట్లాడుతూ చనిపోయిన ఉపాధ్యాయులు, పూర్వపువిద్యార్థుల ఆత్మశాంతికి 2 నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. పూర్వపువిద్యార్థులంతా తమకు ఉన్నదాంట్లో సేవాకార్యక్రమాలు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ సంతోషంగా జీవనం సాగించాలన్నారు.సంఘం కోశాధికారి టివి మెకానిక్ ఖాజాబేగ్ సంఘంలో ఖర్చులు, జమల వివరాలు తెలిపారు.అనంతరం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, హిందీ పండిట్,హెచ్‌ఎం ఎం.ఖాజాబేగ్‌ను,కిక్‌బాక్సింగ్‌లో అంతర్జాతీయసాయిలో గోల్డ్‌మెడల్ సాధించిన మహేశ్‌ను పూలమాలలతో సన్మానించారు. సంఘం ప్రతినిధులు తాజ్‌బాబా, సత్యం, జన, అరాఫత్,ఓమేంద్రబాబు, అల్లబకాష్,న్యాయవాది షేక్షావలి, మాజీ ప్రతినిధులు కాంతారెడ్డి, పూర్వపు విద్యార్థులు గఫూర్, క్రిష్టఫర్, సంజీవరాయుడు, గోపినాథ్‌నాయుడు పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో పార్టీ సభ్యత్వ నమోదు చేపడదాం

**గడివేముల, జనవరి 04, ప్రభాతవార్త;**



గ్రామస్థాయిలో పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టి, పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేద్దామని జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కో ఆర్డినేటర్ మరియు పాణ్యం నియోజకవర్గ ఇన్‌చార్జి చింతా సురేష్‌బాబు పిలుపునిచ్చారు. ఆదివారం మండలకేంద్రమైన గడివేములలో జనసేన పార్టీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు రోజుల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో నమోదు చేసి ప్రతి గ్రామంలో జనసేన పార్టీ జెండాను ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ అడుగుజాడల్లో నడవాలన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా కో ఆర్డినేటర్ మరియు పాణ్యం నియోజకవర్గ ఇన్‌చార్జి చింతా సురేష్‌బాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాలివాహన/కుమ్మరి కార్పొరేషన్ డైరెక్టర్ పీబీవీ సుబ్బయ్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి/బోయ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ల మంజునాథ్, గడివేముల మండల కో ఆర్డినేటర్ ధరణిమోహన్, మండల నాయకులు మహమ్మద్‌రఫీ, నాగేశ్వర్‌రెడ్డి, వెంకటేష్, పెద్దరాజు, నియోజకవర్గ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వలసలు వద్దు.. ఉపాధి ముద్దు



**మద్దికెర, జనవరి 04, ప్రభాతవార్త;** వలసలు వద్దు ఉపాధి ముద్దు అని జిల్లా (ఉపాధి హామీ పథకం) జీరాంజీ పీడీ వెంకటరామయ్య అన్నారు. సామాజిక తనిఖీ ప్రజావేదికలో మండలం మొత్తంపై జరిగిన పనుల్లో 58,032 రికవరీకి ఆదేశాలు జారీ చేశారు. డీవీవో షకీలాబేగం, ఏపీడీ లక్ష్మన్న, ఎస్ఆర్‌బీ కాంతయ్య, జెడ్పీటీసీ సభ్యులు మురళీధర్‌రెడ్డి, ఎంపీపీ అనితయాదవ్, సర్పంచ్ సుహాసిని, ఉప సర్పంచ్ కృష్ణ, ఎంపీడీఓ కొండయ్య, ఏపీఓ నర్సి రెడ్డి, ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్డెర ఓబన్న జయంతికి నంద్యాలకు తరలిరండి

**కొలిమిగుండ్ల, జనవరి 4, ప్రభాతవార్త ః**



కొలిమిగుండ్ల మండల కేంద్రానికి ఆదివారం నంద్యాల జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు వడ్డె చక్రధర్ కొలిమిగుండ్ల మండలంలో ఉన్నటువంటి వడ్డెర నాయకులను సమావేశపరిచి జనవరి 11న నంద్యాలలో జరుగు వడ్డెర ఓబన్న జయంతికి మండలం నుండి తరలిరావాలని కోరారు. వడ్డె ఓబన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది కావున కొలిమిగుండ్ల మండలం నుండి వడ్డెర కులస్థులు నంద్యాలలో జరిగే వడ్డెర ఓబన్న జయంతి సమావేశానికి భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఇకపై ఓబన్న జయంతి ప్రభుత్వ గుర్తింపుగా పొందడం వడ్డెర జాతి దీర్ఘకాలిక పోరాటాలకు ఫలితంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వడ్డెర జాతికి రాష్ట్రస్థాయిలో గౌరవ గుర్తింపు లభించిందని నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జాతీయ కార్యదర్శి శిల్పి సుబ్బరాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెపు సుబ్బరాయుడు, అలకుంట్ల నాగేంద్ర, సంపంగి నాగేంద్ర, వెంకటసా ్వమి, బత్తుల వెంకటయ్య, ఓర్సుల కృష్ణమూర్తి, ఓర్సుల సుబ్బయ్య, బత్తుల మహేష్, ఓర్సు ధర్మతేజ, బత్తుల వెంకటరోహిత్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ప్రధానోపాధ్యాయుడు మృతి

**చాగలమర్రి, జనవరి 4, ప్రభాతవార్తః**



చాగలమర్రి పట్టణంలోని ఎస్సీ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అయ్యల విజయ్‌కుమార్ (53) అనారోగ్యంతో మృతిచెందాడు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో ఉన్న విజయ్‌కుమార్ కర్నూలు వైద్యశాలలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎంఈవోలు అనురాధ, నయాంతుల్లా, పిఆర్‌టీయు, ఎస్టీయు పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు మృతదేహంపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు సంతానం.

# ఆ గ్రామంలో.. రాజకీయ నాయకులకు ప్రవేశం లేదు

**: బోర్డులు ఏర్పాటుచేసిన గ్రామస్తులు...**

**ఆదోని క్రైమ్ జనవరి 4 ప్రభాతవార్త :**

ఆదోని మండలం లో పెద్ద హరివనం గ్రామంనీ మండలం ప్రకటించేంత వరకు ఏ పార్టీకి చెందిన రాజకీయ నాయకులు గ్రామంలో ప్రవేశం లేదని, గ్రామంలో రెండు చోట్ల బోర్డులు ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. ఆదివారం స్థానిక పంచాయతీ కార్యాలయం నుంచి 1000 మంది పైగా ర్యాలీగా వచ్చి ఆంధ్రశిరుగుప్ప ప్రధాన రోడ్డులో బోర్డులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెద్ద హరివనం సాధన కమిటీ సభ్యులు ఆదినారాయణ రెడ్డి, రాఘవేంద్ర ఆచారి,మెడికల్ నాగరాజు, వీరేశప్ప, గర్జప్ప, కుప్పలదొడ్డి పరమేష్,బీ.పి.మంజు, ఆదెప్ప, తిమ్మప్ప, మాట్లాడుతూ పెద్దహరివాణం మండలం ప్రకటించి 17 గ్రామాలను చేర్చుతూ జీవో నెంబర్ 1503 రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.రాజకీయ నాయకుల కుట్రల వల్ల 30 రోజుల తర్వాత జీవో మార్చి 531 జారీచేసి 22 గ్రామాలతో ఆదోని టు2 ప్రకటించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం పెద్ద హరివాణం మండలానికి ప్రకటించి రాజకీయ నాయకుల కుట్రల వల్ల పెద్ద హరివాణం మండలాన్ని పట్టణానికి తరలించడంతో గ్రామస్తుల ఆగ్రా ఆవేశం చెందారు. అప్పటినుంచి గ్రామంలో వివిధ రకాలుగా నిరసన తెలియజేస్తూ ఉన్నామన్నారు. గ్రామస్తుల అందరూ నిర్ణయాలు మేరకే ఏ పార్టీకి చెందిన నాయకులు ఎవరైనా కానీ మండలం ప్రకటించేంతవరకు గ్రామంలో రాజకీయ పార్టీ నాయకులనిషేధం విధించినట్లు గ్రామస్తులు తెలిపారు.ప్రజల నిర్ణయమే శాసనమంటూ పిలుపునిచ్చారు. 6వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు స్థానిక బస్టాండులో 6వ రోజు రిలే నిరాహార దీక్షలు ఆరవ రోజుకు చేరుకున్నాయి.6వ




రోజులో డాక్టర్ మస్తాన్ వలి,రొట్టెల మల్లికార్జున, కేశవ, జనార్ధన, మనోహార్, బి.పి.మల్లికార్జున పాల్గొన్నారు. వీరికి సాయంత్రం నిమ్మరసం ఇచ్చి..దీక్షలను విరమింపజేశారు.

# చీకటిలో ఉన్నాం.. కాపాడండి సార్ ..!

**: వీధి లైట్లు లేవు.. పాములు వస్తున్నాయి అయ్యా జర పట్టించుకోండి**

**ప్యాపిలి జనవరి 4 ప్రభాతవార్త:**

చీకటీలో ఉన్నాం..పాములు వస్తున్నాయి..జర పట్టించుకోని కాపాడండి సార్ అంటూ పోతుదొడ్డి పంచాయితీ మజరా గ్రామమైన మందొడ్డి గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు. మందొడ్డి గ్రామంలోని ఎనిమిది నెలల నుంచి వీధిలైట్లు లేక ఇబ్బందులు పడుతున్నామని ఎస్సీ కాలనీ వాసులు తెలిపారు. ఇళ్లలోకి వస్తున్న విష సర్పాలను చంపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. విష సర్పాల సంచారం వల్ల ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని భయభ్రాంతులకు గురి అవుతున్నామని ఆందోళన చెందుతున్నారు. గ్రామ సర్పంచ్ కు, పంచాయతీ సెక్రెటరీ ఎన్నిసార్లు చెప్పినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. కనీసం కరెంటు హెల్పర్లు కూడ పట్టించుకోవడం లేదని అవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ కాలనీలో చిన్నపిల్లలు వీధిలైట్లు లేక తమ పిల్లలు చదువ లేకపోతున్నారని వాపోయారు. తాము కూడా ఓట్లు వేశామని, చీకట్లో ఉన్నామంటే పట్టించుకునే నాధుడు లేరని వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎస్సీ కాలనీలో వీధిలైట్లు వేసి తమను విష సర్పాల నుండి రక్షించాలని కాలనీవాసులు కోరారు..



# ఎమ్మిగనూరు రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ ..

**: టిడిపి నేత నరవ రమాకాంత్ రెడ్డి**



**పెద్దకడబూరు జనవరి 4 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన పెద్దకడబూరు లో బనవాసి క్రాస్ దగ్గర నుండి దొడ్డి మేకల మీదుగా ఎమ్మిగనూరు కి వెళ్లే రోడ్డుకు సంబంధించి వంక వరకు చేపట్టే సిసి రోడ్డు నిర్మాణ పనులకు టిడిపి రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి ఆదివారం భూమి పూజ చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాబార్డ్ నిధులు కింద సిసి రోడ్డు మరియు తారు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని ఇందుకు సంబంధించి రోడ్డు పనులకు భూమి పూజ చేసి పనులను జెసిబి తో ప్రారంభించామన్నారు వీలైనంత త్వరగా నాణ్యత లోపించకుండా పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించడం జరిగిందన్నారు పెద్దకడబూరు నుండి దొడ్డు మేకల హెచ్ మురవని మీదుగా వెళ్లే వాహనదారులకు రోడ్డు నిర్మాణాల పనులు పూర్తయితే ఎలాంటి ఇబ్బందులు ఉండమన్నారు ఇప్పటికే హెచ్ మరువని దొడ్డి మేకల గ్రామాల్లో ప్రధాన రహదారికి సిసి రోడ్డు పనులు వేయించడం జరిగిందన్నారు మిగతా పనులు కూడా త్వరలో పూర్తి అవుతాయి అన్నారు ఈ కార్యక్రమంలో పెద్దకడ బూరు సొసైటీ చైర్మన్ మీసేవ ఆంజనేయులు మల్లికార్జున ఇమ్మానియేల్ స్వామి రాజ్ జైపాల్ ఆశప్ప భాష దేవ సాయం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# జగన్న కాలనీలో కార్డెన్ సర్చ్



**నందికొట్కూరు,జనవరి 4,ప్రభాతవార్త:**

మున్సిపాల్టి పరిధిలో ఉన్న జగనన్న రెండు కాలనీలలో ఆదివారం పోలీసులు విస్తృతంగా కార్డెన్‌సర్చ్ నిర్వహించారు. ఆదివారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆత్మకూరు డియస్పీ రామాంజినాయక్ సూచనలతో పట్టణ సి.ఐ. వై.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఎస్సై చంద్రశేఖర్ కాలనీలో నిర్మాణాలు మధ్యలో ఆపిన ప్రాంతాలను, కాలనీల చుట్టు ప్రక్కల అంత ఇళ్ళను తనిఖీలు చేశారు. అలాగే సరైన పత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి జరిమానాలు విధించారు. అనంతరం కాలనీ వారికి అవగాహన సదస్సు నిర్వహించి రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలు, డ్రగ్స్‌పై అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి నేరాలకు పాల్పడే వారి గురించి పోలీసులకు, ఈగల్ టీం సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని, ఎవరు కూడా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ వద్దని, ఎవరైన చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని సి.ఐ.హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు అన్నం పెట్టడం తప్పా..?

**– ఒకరూపాయికే రుచికరమైన భోజనం..**

**నంద్యాల, జనవరి 4, ప్రభాతవార్త ప్రతినిధిః**



పట్టణ ప్రజలకు సేవ చేయాలనే దృక్పదంతో ఏ ఒక్కరు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో భోజనం, పుల్కా కర్రీ, పప్పు ప్రతిరోజు సుమారు 500 మందికి ప్రముఖ పారిశ్రామికవేత్త గోళ్ళ రాజేష్ అందజేస్తున్నారు. దీనిపై పలువురు విమర శ్లలు చేయడం సహేతుకం కాదన్నారు. ఈసందర్భంగా గోళ్ళ రాజేష్ మాట్లాడుతూ నేను చేసే సహాయం ఎక్కడా కూడ డోనేషన్ల ద్వారా కానీ, ఎవరి ఎవరి ఆర్థికసాయంతో కానీ ఈకార్య క్రమాలు చేయడం లేదన్నారు. ఇటువంటి ఆరోపణల వల్ల పేద ప్రజలు నష్టపోతారన్నారు. ఒకరూపాయికే విజిటబుల్ పలావ్, దీంతో పాటు నిరుద్యోగ యువతకు ఆర్థికసాయం, రోగులకు మందులు పంపిణి, సుమారు 200 మందికిపైగా దీర్ఘకాలిక వ్యాధి గ్రస్థులకు రూ.2 వేలు అందిస్తున్నామన్నారు. వీటిపై పలువురు విమర్శలు చేయడం దురదృష్టకరమన్నారు. వీటన్నింటిని పట్టణ ప్రజలు దృష్టిలో పెట్టుకోవాలన్నారు.

# నేడు ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

**నంద్యాల, జనవరి 4, ప్రభాతవార్త ప్రతినిధిః**



నేడు నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కారవేదిక నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి ఆదివారం తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా అన్‌లైన్‌లో మీకోసం.ఏపీ.జీవోవి. ఉయ ద్వారా కూడ సమర్పించవచ్చన్నారు. అర్జీ పరిష్కారస్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోను లేదా టోల్‌ఫ్రీ నం.1100 ద్వారా తెలుసుకోవచ్చన్నారు. అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయాల్లో అధికారులకు అర్జీలు ఇవ్వాలని అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావాల్సిందిగా కలెక్టర్ సూచించారు. జిల్లా కేంద్రంలో ఉదయం 9.30 గంటలకు జరిగే ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమానికి జిల్లా అధికారులందరు తప్పనిసరిగా హాజరుకావాలని అదేశించారు.

# ఆదోని జిల్లా సాధన.. జేఏసి యువగళం

**: స్థూపం వద్దకు పాదయాత్ర .**

**ఆదోని క్రైమ్ జనవరి 4 ప్రభాతవార్త :**

ఆదోని జిల్లా సాధన జేఏసి ఆదోని జిల్లా డిమాండ్ తో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు యాబయ్యవ రోజు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం ఆదోని జిల్లా హామీ ఇవ్వనందుకు ఆదోని సమీపంలో ఇస్వి గ్రామం వద్ద గల నారా లోకేష్ గారి యువగళం పాదయాత్ర వెయ్యికిలో మీటర్ల స్మారక స్థూపం వద్దకు మూడు వందల మంది వివిధ సంఘాల నాయకులు ప్రజలు దీక్ష శిబిరం నుండి ఆరు కిలోమీటర్ల దూరం పాదయాత్ర చేసి యువగళం స్థూపానికి ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలని జేఏసి నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసి నాయకులు రఘురామయ్య గారు మాట్లాడుతూ మేము యాభై రోజులు దీక్షలు చేసినప్పటికినీ కూటమి ప్రభుత్వం ఇంతవరకు ఆదోని జిల్లా ప్రకటించకపోవటం బాధాకరం. అన్ని అర్హతలు గల ఆదోనిని వెంటనే జిల్లాగా ప్రకటించాలని జేఏసి నాయకులు డిమాండ్ చేశారు. మీరు వెనుకబడిన ఆదోని ప్రాంతాన్ని ఆదోని జిల్లాగా ప్రకటించకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యతిరేక ఫలితాలు చవి చూడవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యకమంలో నాయకులు రఘురామయ్య, అశోకానంద రెడ్డి, నూర్ అహ్మద్, కృష్ణమూర్తి గౌడ్, లలిత, నరేంద్ర యాదవ్,




అయ్యాళప్ప, కోదండ, దస్తగిరి నాయుడు విద్యార్థి నాయకులు తిరుమలేష్, ఉదయ్, రమేష్, బాలు, యస్ డి పి ఐ నాయకులు,ఆలూరు జేఏసి భూపేష్ తదితరులు,పత్తికొండ జేఏసి, ఎమ్మిగనూరు జేఏసి మరియు అగ్రి ఇన్పుట్స్ ఎంప్లాయిస్, బైక్ మెకానిక్స్,ట్రైలర్స్, గంగపుత్ర సంఘం, సిపిఐ తదితర సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమమును విజయవంతం చేయటం జరిగింది.

# రాయలసీమద్రోహి చంద్రబాబు నాయుడు : శ్రీరాములు

**డోన్ రూరల్ జనవరి 4, ప్రభాతవార్త :**

రాయలసీమలో నుండి గెలిచి రాయలసీమకే ద్రోహం చేస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని రాష్ట్ర మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి జిల్లా వాలంటరీ విభాగ అధ్యక్షులు పోస్ట్ ప్రసాద్ అన్నారు ఆదివారం పట్టణంలోని వైసీపీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎత్తిపోతల పథకం ద్వారా రాయలసీమకు సాగునీరు తాగులేరు అన్ని విధాలుగా రాయలసీమ ప్రజలు అభివృద్ధి చెందుతారని ఉద్దేశంతో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎత్తిపోతల పథకాన్ని దాదాపు 70 పూర్తిచేస్తే ఇప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో లో లోపల చీకటి ఒప్పందాలు చేసుకుంటూ రాయలసీమ ప్రజలను నట్టేట ముంచుతున్నాడని విమర్శించారు అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా రాయలసీమకు అన్యాయం జరుగుతుందనే విషయాన్ని కూడా అసెంబ్లీలో ప్రస్తావించినప్పటికీ ఆంధ్రప్రదేశ్



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాయలసీమకు ఎత్తిపోతల పథకం ద్వారా పూర్తి చేసి రాయలసీమకు లేరు అందించాల్సింది పోయి చీకటి ఒప్పందాలు కుదుర్చుకొని అన్యాయం చేయడం మంచిది కాదన్నారు. రాయలసీమలో ఉన్నటువంటి ఎమ్మెల్యేలు మంత్రులు రాయలసీమ కన్నడం జరుగుతున్న విషయం గమనించి చంద్రబాబుకు ఒప్పించి రాయలసీమకు ఎత్తిపోతల పథకం ద్వారా త్రాగునీరు సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు. ఎత్తిపోతల పథకం పూర్తిచేస్తే వైయస్ జగన్మోహన్ రెడ్డికే పేరు ప్రఖ్యాతలు వస్తాయని గ్రహించి వెన్నుపోటు పొడుస్తున్నారని విమర్శించారు పార్టీలకతీతంగా రాయలసీమలో ఉన్నటువంటి ఎమ్మెల్యేలు మంత్రులు ప్రధానమైనటువంటి సీనియర్ నాయకులు కలిసికట్టుగా పోరాటం చేయడానికి అయినా సిద్ధపడాలని కోరారు ఎత్తిపోతల పథకం గురించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ద్వారా రాయలసీమకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బద్దల రాజకుమార్ వైసీపీ సీనియర్ నాయకులు మిట్ట రవికుమార్ కటిక మహేష్ మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్ 26వ వార్డు ఇంచార్జ్ రవి గౌడు రామ్మోహన్ నాగిరెడ్డి మల్యాల శ్రీనివాస్ రెడ్డి పెయింటర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే తొలిసారి.. విధ్యుత్ చార్జీలు తగ్గించిన సి.ఎం.చంద్రబాబు

**– ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**

**నందికొట్కూరు,జనవరి 4,ప్రభాతవార్త:**

దేశంలోనే తొలిసారి విద్యుత్ చార్జీలు తగ్గించిన ఘనత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. ఆదివారం స్థానిక పి.4 కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ట్రూ డౌన్ అమలు ద్వారా విధ్యుత్ చార్జీల్లో యూనిట్‌కు 13 పైసలు కూటమి ప్రభుత్వం తగ్గించిందన్నారు. 2019లో టిడిపి అధికారం కోల్పోయే నాటికి రాష్ట్రంలో మిగులు విధ్యుత్ రాష్ట్రంగా చంద్రబాబు నిలిపారు. 2019లో అధికారం చేపట్టిన జగన్మోహన్‌రెడ్డి విధ్యుత్ చార్జీలు తగ్గిస్తానని హామీ ఇచ్చి తన 5 ఏళ్ళ పాలనలో 9సార్లు విధ్యుత్ చార్జీలు పెంచి దాదాపు రూ.32 వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపాడని, ప్రజల జీవితాలతో




ముడిపడిన విధ్యుత్ రంగాన్ని మూర్ఖపు నిర్ణయాలతో విధ్యుత్ రంగాన్ని అప్పుల పాలుచేశాడన్నారు. కమీషన్ల కోసం విధ్యుత్ కొనుగోలు చేసి దోచుకున్నారని, మూర్ఖపు నిర్ణయాలతో రాష్ట్ర విధ్యుత్ వ్యవస్థను ఆదాయ వనరుగా మార్చుకొని రూ.1.29 లక్షల కోట్లు అప్పు ల్లలుగా మిగిల్చారని ఆయన ధ్వజమెత్తారు. 2024న అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం చంద్రబాబు సారధ్యంలో నిర్వీర్యమైన విధ్యుత్ రంగాన్ని గాడిన పెడుతు ప్రజలకు నిరంతరాయంగా విధ్యుత్ కోతలు లేకుండా ఇచ్చేందుకు అహార్నిశలు ప్రభుత్వం పని చేస్తుందని, రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్న ముఖ్యమంత్రికి ఉన్న అపార అనుభవంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఒక వైపు అభివృద్దిని మరో వైపు సంక్షేమాన్ని అమలు చేస్తు రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్నారన్నారు. నియోజకవర్గంలో త్వరలోను పట్టణ మున్సిపాల్టికి, బాస్కరాపురం, యర్రమఠం లో కొత్త విధ్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటుకు ప్రణాళిక సిద్దం అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీసుకునే సాహసవంతమైన నిర్ణయాలతో రాబోయే రోజుల్లో దేశంలోనే విధ్యుత్ చార్జీలు పెంచని రాష్ట్రంగా ఏపి నిలుస్తోందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు మొల్ల జాకీర్ హుస్సేన్, భాస్కర్‌రెడ్డి, టిడిపి నాయకులు జమీల్, షకీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులకు ఊరట : ఎమ్మెల్యే బుడ్డా

**: ప్రజలపై భారం పడకుంగా చర్యలు ..**

**: రూ.4,492 కోట్ల ట్రూ అప్ ఛార్జీలు భరించనున్న కూటమి ప్రభుత్వం ..**

**: శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి.**

ఆత్మకూరు జనవరి 4 ప్రభాతవార్త కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలపై విద్యుత్ భారం పడకుండా చూస్తోందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం 18 నెలలుగా సుపరిపాలన అందిస్తోందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాకుండా.. ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తున్నారు. ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేనప్పటికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే బుడ్డా చెప్పారు.9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన జగన్‌జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని విద్యుత్ వ్యవస్థ పూర్తిగా నాశనం చేసేశాడు. అనధికార విద్యుత్ కోతలతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురి చేశాడు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి దాదాపు రూ.32 వేల కోట్లు ప్రజలపై భారం వేశాడు. అదే జగన్ రెడ్డి నేడు.. కూటమీ ప్రభుత్వం ప్రజలను పట్టించుకోవట్లేదు.. ప్రజలను అన్యాయం చేస్తోందంటూ.. వారి దొంగల ముఠాతో దుష్ప్రచారం చేయిస్తున్నాడు. జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు పన్నినా కూడా ప్రజలు ఎవరూ కూడా పట్టించుకునే స్థితిలో లేరు. ట్రూ అప్ ఛార్జీల పేరుతో రూ.4,492 కోట్ల మొత్తాన్ని ప్రజల నుంచి వసూలు చేసుకుంటామని విద్యుత్ సంస్థలు కోరినా సీఎం చంద్రబాబు నాయుడు ఆమోదించలేదు. ప్రజలపై అధిక భారం పడకూడదనేదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన. అందులో భాగంగానే ట్రూఅప్ ఛార్జీలు రూ.4,492 కోట్ల భారాన్ని ప్రజలపై పడకుండా చేసి, ప్రభుత్వమే చెల్లిస్తుందని నిర్ణయం తీసుకుని రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర కానుకగా అందజేశారని ఎమ్మెల్యే బుడ్డా తెలిపారు.విద్యుత్ రంగంలో పలు సంస్కరణలుజగన్ రెడ్డి పాలనలో అక్వా రైతులకు యూనిట్ రూ.3.50 వసూలు చేస్తే.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత యూనిట్ రూ.150లకు తగ్గిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. జగన్ రెడ్డి పాలనలో రూ.5.19లకు బయటనుంచి విద్యుత్ కొనుగోలు



చేస్తే.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 4.70లకు కొనుగోలు చేస్తోంది.ఐదేళ్ల కాలంలో జగన్ రెడ్డి విధ్వంసక, అవినీతి, అరాచక పాలనను.. కూటమి ప్రభుత్వం అందిస్తున్న పాలనను చూసిన ప్రజలు ఎవరికి ఓటు వేయాలో ఈ సరికే నిర్ణయం తీసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో మరో 15 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటం ఖాయమమైపోయిందని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఉద్ఘాటించారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి**

**కర్నూలు జనవరి 04 ప్రభాతవార్త ప్రతినిధి :**

డిఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జీ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట



వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.



# సాంకేతిక, పరిపాలనా అంశాలపై సరైన అవగాహన లేదు



**కర్నూలు అర్బన్ జనవరి 4 ప్రభాతవార్త :**

ఎత్తిపోతల పథకాన్ని తామే ఆపేశామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్న మాటలు పూర్తిగా అబద్ధాలు అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్వీ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజల కళ్లలో మట్టి చల్లే విధంగా రాజకీయ లబ్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఎత్తిపోతల పథకానికి సంబంధించిన సాంకేతిక, పరిపాలనా అంశాలపై వారికి సరైన అవగాహన లేకుండానే తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎత్తిపోతల పథకం రైతుల జీవనాధారం అని, కోట్లాది మంది రైతులకు సాగునీరు అందించే కీలక ప్రాజెక్ట్‌ను రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డుకునే ప్రయత్నం చేయడం దుర్మార్గమని అన్నారు. ప్రజా ప్రయోజనాల కంటే స్వార్థ రాజకీయాలే చంద్రబాబు, రేవంత్ రెడ్డిల లక్ష్యంగా మారాయని ఆరోపించారు.వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇచ్చి రైతులకు మేలు చేశారని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ రైతుల పక్షానే నిలబడుతుందని ఎస్వీ మోహన్ రెడ్డి స్పష్టం చేశారు.ప్రజలు నిజాలను గమనించాలని, అసత్య ప్రచారాలను నమ్మవద్దని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శ్యాంబాబు శివానికి రూ.లక్ష అందజేత

**– పారా విశ్వనాథ్ రూ.25 వేలు అందజేత**

**మద్దికెర, జనవరి 04, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన మద్దికెరకు చెందిన శివాని ఇటీవల రాష్ట్రపతి ద్రౌపతిముర్మ చేతులమీదుగా ప్రధానమంత్రి బాలవీర పురస్కారం అందుకున్నారు. శివానికి మాజీ ఎంపీపీ, టీడీపీ జిల్లా కార్యదర్శి పద్మావతి, గూదూరు ధనుంజయ భారీ ర్యాలీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు వచ్చారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు శివానిని మెచ్చుకుని ఆర్థిక సాయం చేశారు. ఎమ్మెల్యే రూ.లక్షతో పాటు మూడు సెంట్లు ఇంటి స్థలం కేటా ఇస్తామన్నారు. పారా చిట్టెన్న రూ.25 వేలు, ఫ్రెండ్స్ స్కూల్ రామంజి రూ.25 వేలు, ఎర్రిస్వామి రూ.10 వేలు ఇలా చాలామంది ఆర్థిక సాయం చేశారు. త్వరలో ఆదిత్య మెహతా ఫౌండేషన్ వారిని పిలిపించి ఎమ్మెల్యే చేతులమీదుగా ఘనంగా సత్కరిస్తామని విద్యాసాయి యాజమాన్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో తాలూకా తెలుగు యువత అధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్, టీడీపీ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు రంగయ్య, పారా రాఘవేంద్ర, అగ్రహారం ఆనంద్, మదనంతపురం శీను, దేవేంద్ర, సుగులప్ప, రంగన్న, మల్లి, వీరేష్, పార్టీ కార్యకర్తలు, మహిళా సంఘం సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ట్రాక్టర్‌ను ఢీకొన్న స్కూటర్..

**– ప్రమాదంలో వ్యక్తి మృతి**

**మంత్రాలయం, జనవరి 04, ప్రభాతవార్త;**



నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పోలీస్‌స్టేషన్ పరిధిలోని కల్లుదేవకుంట గ్రామ సమీపంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మంత్రాలయం ఎస్ఐ మల్లికార్జున తెలిపిన వివరాల మేరకు... ఎమ్మిగనూరు మండలం బనవాసి గ్రామానికి చెందిన మాల ఈరన్న(50) అనే వ్యక్తి మంత్రాలయం మండలం సూగూరు గ్రామానికి చెందిన వ్యక్తికి ఇచ్చి వివాహం చేశారు. తన కుమార్తెను చూడడానికి స్కూటర్‌పై వచ్చి తమ గ్రామానికి తిరిగి వెళ్తున్న సమయంలో కల్లుదేవకుంట గ్రామం వద్ద రోడ్డు పక్కన ఉన్న ట్రాక్టర్‌ను బలంగా ఢీకొట్టాడు. వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. స్కూటర్ నడుపుతున్న బేగారి తాయన్న ప్రాణాలతో బయటపడ్డాడు. సమాచారం తెలుసుకున్న మంత్రాలయం పోలీసులు మృతిచెందిన వ్యక్తి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# పద్ధతి మార్చుకోకపోతే.. చర్యలు తప్పవు

**– సీఐ వేణుగోపాల్**

**దేవనకొండ, జనవరి 04, ప్రభాతవార్త;**



రౌడీ షీటర్లు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తప్పవని సీఐ వేణుగోపాల్ హెచ్చరించారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్లు నేరాలకు దూరంగా ఉండి ప్రశాంతమైన జీవనం గడపాలని సూచించారు. గ్రామాల్లో రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామన్నారు.

# మైనర్ బాలిక కిడ్నాప్ ఫోక్సో కేసు నమోదు

**ఆదోని క్రైమ్ జనవరి 4 ప్రభాతవార్త :** ఆదోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కౌడల్ పేటకు చెందిన పరమేష్ అనే వ్యక్తి( 24 వయసు మైనర్ బాలికను ప్రేమించానని నమ్మ బలికించి తిరుపతి తీసుకెళ్లినట్టు తెలుస్తోంది మైనర్ బాలిక మేనమామ అక్కడకు వెళ్లి గా అక్కడి నుంచి పరమేశ్ పారిపోయాడు తెలిసింది త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినట్టు తెలిపిన సిఐ రామలింగమయ్య